క్లుప్తంగా

అల్లుకోల సచివాలయం సందర్శన



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

పలాస: మండలంలోని అల్లుకోల గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. భూసర్వే గురించి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ప్రతీ ఉద్యోగి కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు, తహసీల్దార్ మధుసూదనరావు, వ్యవసాయ అధికారి పోలారావు, సర్పంచి దువ్వాడ వామక్షి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ గ్రామానికి చెందిన కనిరెడ్డి భార్గవ్ గతేడాది అక్టోబర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అతనికి మంజూరైన వైఎస్సార్ బీమా రూ.4.90 లక్షల చెక్కును ఆయన భార్య గౌరీదేవికి సర్పంచ్ పి.బృందాదేవి చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్.దమయంతి, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, యు.ఉమాపతి, సచివాలయ సిబ్బంది గవరయ్య తదితరులు పాల్గొన్నారు.

'సిబ్బందిపై చర్యలు తీసుకోండి'



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో రామారావు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బిర్లంగి గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో కె.రామారావు, ఈవోపీఆర్డీ రాజేశ్వరరావులు శుక్రవారం పరిశీలించారు. ఈ సమయంలో సిబ్బంది గైర్హాజరుపై ఎంపీడీవో సంబంధిత పంచాయతీ కార్యదర్శి గఫూర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనివేళల్లో సమయానికి కార్యాలయానికి రాని సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని మెమోలు జారీ చేయాలని సూచించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న డాక్టర్ దివ్య

వజ్రపుకొత్తూరు రూరల్: క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అక్కుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ దివ్య, ప్రిన్సిపాల్ ఎం.పాపారావు అన్నారు. మండలంలోని అక్కుపల్లి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థికి పదో తరగతి పరీక్షలు ఎంతో కీలకమన్నారు. పరీక్షలపై ఆందోళన చెందకుండా ప్రశాంతమైన వాతావరణంలో చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్.స్వప్న, ఉష, ప్రశాంతి, శ్రీలక్ష్మి, పద్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు



వర్మీ కంపోస్టు పరిశీలిస్తున్న పేరాడ తిలక్

నందిగాం: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ సూచించారు. స్థానిక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో జరుగుతున్న జగనన్న స్వచ్ఛ సంకల్పం శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. కేంద్రాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, వైస్ ఎంపీపీ సువ్వారి వసంత్‌కుమార్, నాయకులు జడ్యాడ జయరాం, చిన్ని జోగారావు, రేగల కూర్మారావు, లవునిపల్లి ధనరాజ్, బొమ్మాళి గున్నయ్య, బోరుభద్ర సోమేశ్వరరావు, కొల్లి హరిబాబు, నందిగాం, సంతబొమ్మాళి ఈవోపీఆర్డీలు రాజారావు, శోభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఇచ్ఛాపురం రూరల్: అంగన్‌వాడీల్లోని చిన్నారులకు పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా రూరల్ ఐసీడీఎస్ కార్యాలయంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండల కార్యకర్తలకు సాంప్రదాయ వంటల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలతో పాటు చిరు ధాన్యాలను ఉపయోగించి వంటకాలు తయారు చేయాలని సూచించారు. దీని వలన రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. అనంతరం వంటల పోటీల్లో గెలిపొందిన కార్యకర్తలకు బహుమతులు అందజేశారు. సీడీపీవో పురాణం నాగరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు, ఏసీడీపీవో వై.లావణ్య, ఈదుపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సీహెచ్ ప్రదీప్, సీహెచ్‌వో ఎస్.దానమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, సూపర్‌వైజర్లు ఆర్.నీలవేణి, సుజాత, జె.లక్ష్మీ, పల్లవి, పి.లక్ష్మీ, రంగాల కృష్ణారెడ్డి, వలపల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: వంటలను రుచి చూస్తున్న ఎంపీపీ పుష్ప తదితరులు



వజ్రపుకొత్తూరు: పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న శార్వాణీ

ఇచ్ఛాపురం: పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజలక్ష్మి అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను అందజేయాలని సూచించారు. సీడీపీవో పి.నాగరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, ఏసీడీపీవో లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో శార్వాణీ అన్నారు. మండలంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, సర్పంచ్ పి.వరదరాజులు, ఎంపీటీసీ ఎస్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక



గుడియా రేణుక



మమత



అఖిల్ సాయి



వంక మౌనిక



కోడ ధనలక్ష్మీ



జోగ పూజిత

ఇచ్ఛాపురం రూరల్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు మండలంలోని హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బడియా మమత ఎంపికైనట్లు హెచ్‌ఎం బి.సంతోష్ కుమార్ శుక్రవారం తెలియజేశారు. విద్యార్థినికి నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12 వేలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

సోంపేట: మండలంలోని బారువ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడియా రేణుక ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికై నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. దీంతో విద్యార్థినికి హెచ్‌ఎం భానుప్రసాద్ మహంతి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని పాతటెక్కలి గ్రామానికి చెందిన లమ్మత అఖిల్ సాయి ఎన్ఎంఎంఎస్ పరీక్షలో జిల్లాలోనే మొదటి ర్యాంక్ సాధించాడు. 190 మార్కులకు గానూ 151 మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం ఆర్.పద్మనాభరావు తెలిపారు. అలాగే అదే పాఠశాలకు చెందిన వంక మౌనిక, కోడ ధనలక్ష్మి సైతం ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికయ్యారు. అదేవిధంగా పొల్లాడ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి జోగ పూజిత ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికై ంది. దీంతో విద్యార్థులను సైనూరు సర్పంచ్ అట్టాడ గోవిందరావు(గోపి), హెచ్‌ఎం పి.హరికృష్ణ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు మార్పు శారద, సచివాలయ కన్వీనర్లు ఎం.రవికుమార్, ఎ.సుభాష్ తదితరులు అభినందించారు.

ఆసరాతో మహిళల ఆర్థికాభివృద్ధి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

మందస: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకంతో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడు బత్తిని లక్ష్మణ్, భేతాళపురం సర్పంచ్ మామిడి సింహాద్రి అన్నారు. భేతాళపురం పంచాయతీలో వైఎస్సార్ ఆసరా పథకం అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ధ్యేయంతోనే ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, స్వర్గీయ జుత్తు జగన్నాయకులు విగ్రహాలకు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జుత్తు పాపారావు, అడతాల మనోజ్‌కుమార్, కపిల్, నారాయణ, మోహన్, వీవోఏలు శివలక్ష్మి, గున్నమ్మ పాల్గొన్నారు.

విగ్రహాలతో విద్యార్థుల్లో స్ఫూర్తి



సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: పాఠశాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు దోహదం చేస్తాయని ఎంఈవో దల్లి తులసీరావు అన్నారు. మండలంలోని నువ్వలరేవు ప్రాథమిక పాఠశాల ఆవరణలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన స్వామీ వివేకానంద, సరస్వతీ దేవి విగ్రహాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శమూర్తుల స్ఫూర్తితో వారి ఆశయాలకు అనుగుణంగా చిన్నారులు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ప్రోత్సాహం, దాతల సహకారంతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారుతున్నాయన్నారు.

కార్యక్రమంలో హెచ్‌ఎం కింతలి సుజాత, విగ్రహ దాతలు కింతలి సత్యం, ప్రగాడ కృష్ణారావు, కె.ఉదయశ్రీ, బెహరా జగన్, పూర్వపు హెచ్‌ఎం బమ్మిడి చంద్రశేఖర్, గ్రామ పెద్దలు ఎర్రా, దేవా, వెంకట్, ఆనంద్, నీలాంబర్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గరిష్ట వేతనం అందేలా చర్యలు

- డ్వామా పీడీ చిట్టిరాజు



టెక్కలి: మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

టెక్కలి: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులకు రోజుకు రూ.250ల గరిష్ట వేతనం వచ్చేవిధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ జి.చిట్టిరాజు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2021-22 సంవత్సరానికి సంబంధించి మండలంలోని 27 పంచాయతీల్లో జరిగిన సుమారు రూ.12 కోట్ల పనులకు సంబంధించి ప్రజావేదిక నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసిన సరికొత్త విధానంతో ఎక్కడా ఎటువంటి అక్రమాలు జరగలేదన్నారు. ఇటువంటి విధానం వలన వేతనదారుడికి నేరుగా వేతనాలు అందుతున్నాయని వెల్లడించారు. అలాగే రానున్న వేసవిలో ఉపాధి పనుల వద్ద వేతనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, ఏపీడీ మురళీకృష్ణ, ఎంపీడీవో జి.ఉమాసుందరి, ఏపీవో బి.హరిప్రసాద్, జేఈ ఎస్ఎల్ నాయుడు, ఉపాధి విజిలెన్స్ సిబ్బంది శ్రావణ్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఉపాధి వేతనదారులకు పనికి తగిన వేతనం అందేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కె.రామారావు సూచించారు. మండలంలోని మశాఖపురంలో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం పరిశీలించారు. అర్హులైన వారికి జాబ్ కార్డులు అందజేయాలని, ఫేక్ మస్టర్లు ఉన్నట్లయితే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కూలీలకు వారం రోజులకు సరిపడా కొలతలు ముందస్తుగానే ఇవ్వాలని సూచించారు. ఆయనతో పాటు ఈవోపీఆర్డీ బడియా రాజేశ్వరరావు, కార్యదర్శి గఫూర్‌లు ఉన్నారు.

క్షయ రోగులకు ఉచితంగా మందులు



మందస: మాట్లాడుతున్న వైద్యాధికారి సంపత్‌రావు



ఇచ్ఛాపురం రూరల్: క్షయపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మందస: క్షయ రోగులకు ప్రభుత్వమే ఉచితంగా మందులను అందజేస్తుందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్ రావు, డాక్టర్ టి.శైలజ అన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా మందసలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీబీతో బాధపడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. మందులు మధ్యలో మానేస్తే తీవ్ర ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. రెండు వారాలపాటు దగ్గు, సాయంత్రం జ్వరం, బరువు తగ్గడం ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ ఎన్.గిరిబాబు, ఫార్మసిస్టు టి.లీలారాణి, హెచ్.సుజాత, స్టాఫ్‌నర్స్ ఎస్.ప్రసన్న, ఎస్.అన్నపూర్ణ, ఎల్టీ వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన తప్పనిసరి

ఇచ్ఛాపురం రూరల్: క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని కొళిగాం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వై.కల్యాణి అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా బాలకృష్ణాపురంలో అవగాహన కల్పించారు. దగ్గు క్రమం తప్పకుండా రెండు వారాల పాటు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. అనంతరం ఇంటింటా వైద్య తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవలు భేష్

కవిటి: మండలంలోని వివిధ రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు భేష్‌గా ఉన్నాయని బి.గొనపపుట్టుగ సర్పంచ్ బల్లి ప్రకాష్, రాజపురం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.ఈశ్వరరావు అన్నారు.

రాజపురం ఏపీ మోడల్ స్కూల్ వంట ఏజెన్సీ మహిళ అరుణ ఇటీవల మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి స్పెషల్ గయ్స్ ఫౌండేషన్ సంస్థ సేకరించిన రూ.8000 మొత్తాన్ని అందించారు. అలాగే బి.గొనపపుట్టుగలో ఇటీవల ఒక ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన బాధితుడు ఎం.మోహన్ కుటుంబానికి సీతయ్య ఫౌండేషన్, జేడీ ఫౌండేషన్, నేషనల్ రోటరీ క్లబ్ సంస్థలు వీల్‌చైర్‌ను, కొత్రాయిపుట్టుగ యూత్ రూ.5000, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ రూ.5000 నగదుతో పాటు రెండు నెలలకు సరిపడే రేషన్ సరుకులు అందించారు. కార్యక్రమంలో సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'పొలాల మీదుగా రోడ్డు వద్దు'

టెక్కలి: భావనపాడు పోర్టుకు సంబంధించి పంట పొలాల మీదుగా రోడ్డు నిర్మాణం వద్దని ఆయా పంట పొలాలకు సంబంధించిన రైతులు వ్యతిరేకించారు. ఈ మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో టెక్కలి, మోదుగువలస, బన్నువాడ ప్రాంతాలకు చెందిన రైతులంతా ఇన్‌చార్జి తహసీల్దారు బి.గిరిబాబు, సర్పంచ్ గొండేల సుజాతకు వినతిపత్రం అందజేశారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు రుణాలు అందజేస్తున్న చిట్టిబాబు తదితరులు

పలాస: రైతులు తాము తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు సూచించారు. మండలంలోని కై జోల గ్రామానికి చెందిన బత్తిన అప్పలస్వామికి రూ.5 లక్షలు, కొత్తూరు గ్రామానికి చెందిన లంబాడ వెంకటమోహన్‌కు రూ.5 లక్షలు, నీలిభద్ర గ్రామానికి చెందిన ఎర్ర వసంతరావుకు రూ.5 లక్షలు, నీలావతి గ్రామానికి చెందిన బొంగు కేదారమ్మకు రూ.7 లక్షల రుణాలను పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సీఈవో శ్రీనివాసరావు, తర్లాకోట సర్పంచి కొర్ల సంతోష్, కేదారిపురం సర్పంచి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

కోటబొమ్మాళి: మండలంలోని చిన్నబమ్మిడి గ్రామంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి శుక్రవారం స్థల పరిశీలన చేశారు. నిమ్మాడ, నర్సింగపల్లి, చిన్నబమ్మిడి, పెద్ద బమ్మిడి, జర్జంగి, దుప్పలపాడు గ్రామాల్లో ఉన్న గ్రానైట్ పరిశ్రమల వ్యర్థాలను డంప్ చేసేందుకు ఇప్పటివరకు డంపింగ్ యార్డును ఏర్పాటు చేయకపోవడంతో పరిశ్రమల వద్దే వ్యర్థాలు నిల్వ ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డు కోసం గుర్తించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, సూపరింటెండెంట్ రఘుపతి మధు, ఆర్.శివరామకృష్ణ, వీఆర్వో బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశం నేడు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రత్యేక బడ్జెట్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, విప్, కో-ఆప్షన్ సభ్యులు హాజరవ్వాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

టెక్కలి రూరల్: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా బొప్పాయిపురం గ్రామ జాతీయ రహదారిపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ దేవదాస్ రెడ్డి

కంచిలి: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు ఆకాంక్షించారు. స్థానిక జెడ్పీహెచ్ స్కూల్ ఫేర్ వెల్ డే కార్యక్రమాన్ని హెచ్‌ఎం సీతారాంనాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు కీలక బాధ్యతలు తీసుకోవాలన్నారు. పదో తరగతి నుంచి విద్యార్థులు మరింత శ్రద్ధ చూపించాల్సి ఉంటుందన్నారు.

అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ లండ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు యమున, స్కూల్ కమిటీ చైర్మన్ బి.ఢిల్లీరావు, సాహుకారి చిరంజీవులు, బి.ధర్మారావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: మండలంలోని బారువ గ్రామంలో కోటిలింగేశ్వరస్వామి దేవాలయం పునః నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పునః నిర్మాణానికి ముందుకొచ్చిన గ్రామానికి చెందిన దున్న గురుమూర్తి దంపతులను ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అభినందించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తడక యశోద, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు, బుద్దాన శ్రీకృష్ణ, అగ్నికుల క్షత్రియ సంఘ అధ్యక్షుడు జుత్తు నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

నేలకూలిన కార్యాలయం

కాశీబుగ్గ: పలాస మండల తహసీల్దార్ పాత కార్యాలయం శుక్రవారం సాయంత్రం కుప్పకూలింది. మధ్యాహ్నం, సాయంత్రం రెండు పర్యాయాలుగా కురిసిన వర్షానికి ఒక్కసారిగా నేలకూలింది. ఆ సమయంలో దగ్గరలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. ప్రస్తుతం నూతన కార్యాలయంలో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

టెక్కలి: మండలంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖా ఈఈ వీపీ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రావివలస 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

ఘన జీవామృతంపై అవగాహన

కాశీబుగ్గ: పలాస మండలం మోదుగులపుట్టి గ్రామంలో ఘన జీవామృతం తయారీపై ఎన్ఎఫ్ఏ సీడీఏ చింత నాగరాజు శుక్రవారం అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందేందుకు ఘన జీవామృతం ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి పంటనష్టం

సోంపేట: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు టమాటా పంటకు జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు అన్నారు. పలాసపురంలో సాగులో ఉన్న టమాట పంటను శుక్రవారం వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

అభినందనలు

కవిటి: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన నర్తు రామారావును ఇచ్ఛాపురం మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎం సనపల ప్రసాదరావు కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

ఇచ్ఛాపురం రూరల్: ఎమ్మెల్సీ నర్తు రామారావును ఇచ్ఛాపురం మండలానికి చెందిన సెర్ప్, డీఆర్‌డీఏ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

హెల్మెట్ తప్పక ధరించాలి

ఇచ్ఛాపురం: ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ ఆర్‌సీహెచ్ ప్రసాద్ సూచించారు. పట్టణ పోలీసుస్టేషన్ వద్ద హెల్మెట్‌పై అవగాహన కల్పించారు.

విద్యార్థినులకు అవగాహన

కంచిలి: మండలంలోని జాడుపూడి కాలనీ కేజీబీవీలో కాశీబుగ్గ సబ్ డివిజనల్ పోలీసులు స్ఫూర్తి కల్చరల్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనర్థాలు, గుడ్‌టచ్-బ్యాడ్ టచ్, మానవ అక్రమ రవాణాపై వివరించారు.

నిరంతర సాధనతో సత్ఫలితాలు

సోంపేట: నిరంతర సాధనతో యువత సత్ఫలితాలు సాధించవచ్చునని ప్రభుత్వ వైద్యుడు ఎస్.డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలో ఇటీవల ఉద్యోగాలు సాధించిన టి.శ్రీనివాస్, కె.సతీష్, ఎస్.ప్రశాంత్, టి.గణేష్‌లను వియ్ ఫర్ యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జి.రాజేష్, డి.జోగారావు, టి.ధర్మారాజు తదితరులు పాల్గొన్నారు.

భాగవత సప్తాహం ప్రారంభం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు పెరసపాడు గ్రామంలో శుక్రవారం భాగవత సప్తాహం కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.